# విశాలాంధ్ర

## కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 09 మే 2024 8 పేజీలు

గుంటూరు జిల్లా తాడేపల్లిలో బుధవారం కృష్ణుడు గుడి ఎదుట ఇండియా కూటమి బలపర్చిన గుంటూరు పార్లమెంటు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, సీపీఎం మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్నా శివశంకరరావులను గెలిపించాలని కోరుతూ సీపీఎం గుంటూరు జిల్లాకార్యదర్శి పాశం రామారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా 'నయవంచన' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కమిటీ సభ్యులు వీ కృష్ణయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, పీసీసీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రంగయ్య ఎస్ ఎస్ చెంగయ్య, ఎం.రవి, ఈమని అప్పారావు, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# పల్నాట బాంబుల కలకలం

- వరుస దాడులతో ఆందోళనలో ప్రజలు
- గ్రామాలను వదులుతున్న వైనం
- తాజాగా 17 బాంబులు, కత్తులు స్వాధీనం
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేనా...?

**పౌరుషాల పురిటి గడ్డ పల్నాడు. పల్నాడు ప్రాంతంలోని సమస్యాత్మక గ్రామాల్లో మాచర్ల, గురజాల నియోజకవర్గాలు ముందు వరుసలో ఉన్నాయి. ఈ ఎన్నికలు పల్నాటి యుద్ధంలా హోరా హోరీగా జరుగుతాయని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఈసారి నువ్వా నేనా అన్నట్లుగా వైసిపి, టిడిపి అభ్యర్థులు అమీ తుమీ తేల్చుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలు నాలుగు రోజులే ఉండటంతో ఎక్కడికక్కడ ప్రచారాలు ఊపాందుకుంటున్నాయి. టిడిపి శ్రేణులు ప్రచారంలో ముందంజలో ఉండగా వారిని లక్ష్యంగా చేసుకొని వైసిపి శ్రేణులు దాడులు చేస్తున్నారు. రెండు రోజులుగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవటం తిరిగి ఫ్యాక్షనిజాన్ని గుర్తు చేస్తున్నాయి.**

**విశాలాంధ్ర-పిడుగురాళ్ల:** 2019 ఎన్నికల నేపథ్యంలో దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో వైసీపీ దాడులు పోలీసులు వేధింపులు తాళలేక అనేక కుటుంబాలు గ్రామాలను విడిచి వెళ్లాయి. ఆదివారం సాయంత్రం స్థానిక పోలీసులు ఇరువర్గాలను రాజి పెట్టి ఏ విధమైన భయం లేదంటూ భరోసా ఇచ్చి సొంత గ్రామాలకు ఆదివారం తీసుకొచ్చారు. ఇదే జంగమహేశ్వర పాడు గ్రామంలో మంగళవారం నిర్మాణంలో ఉన్న ఒక ఇంటిలో 17 బాంబులు, మూడు బరిసెలు, ఒక గొడ్డలి, ఇనుప రాడ్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పల్నాటి ప్రాంతం ఒక్కసారిగా భయభ్రాంతులకు లోనైంది. ఎన్నికల ప్రశాంతంగా జరుగుతాయా అన్న సందిగ్ధంలో పడిపోయారు. గత 15 సంవత్సరాలుగా బాంబు మాట వినని పల్నాటి ప్రజలు తీవ్ర భాయందోళనకు గురయ్యారు. మంగళవారం రాత్రి గురజాల మండలం దైద గ్రామంలో ప్రచారం ముగించుకుని ఇళ్లకు తిరిగి వెళుతున్న మిగతా 2 లో ...

# ఇండియా కూటమితోనే ప్రజాస్వామ్యానికి రక్షణ

**విశాలాంధ్ర-విజయవాడ:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోగలమని మహాత్మగాంధీ వేషధారి నాగరాజు అన్నారు. ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం పంజా సెంటర్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య అగాధం సృషిస్తారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఎన్డీఏకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఇండియా కూటమి అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేయాలని కోరారు. అనంతరం అభ్యర్థి వించిపేటలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. నాగరాజు గాంధీవేష ధారణలో కారుపై నిలబడి చేసిన ప్రసంగం స్థానికుల్ని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, 55వ డివిజన్ కార్యదర్శి పైడికత్తుల రాము, విద్యార్థి సమాఖ్య నాయకుడు లంకే సాయి తదితరులు పాల్గొన్నారు.

**కార్మిక సమస్యలపై పోరాడే కోటేశ్వరరావు గెలిపించండి:**
చట్టసభలో కార్మికుల సమస్యలను చర్చించి వాటిని మిగతా 2 లో ...

## జంగాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

వివరాలు 8 లో ...

## మోదీ, జగన్ నటనా సార్వభౌములు

వివరాలు 4 లో ...

# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

**విశాలాంధ్ర-మంగళగిరి:** ఆచార్య నాగార్జున యూనివర్శిటీ లోని సార్వత్రిక ఎన్నికల అనంతరం గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం ఏడు శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించి ఈవియంలు భద్రపరచే స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లను, రిసెప్షన్ సెంటర్లకు సంబంధించి ఏర్పాట్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ దూది, మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారిలతో కలసి బుధవారం పరిశీలించారు. బందోబస్తు, బారికేటింగ్ , ఇతర ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి అధికారులతో చర్చించి పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

**విశాలాంధ్ర-కంచికచర్ల:** కంచికచర్ల మండలం పరిటాల శివారు దోనబండ రాతి క్వారీ నీటి గుంటలో ప్రమాదవశాత్తు పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. దీనిపై స్థానిక ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపిన సమాచారం మేరకు మండల పరిధిలోని దొనబండ రాతి క్వారీ రోజువారి పనులు చేసుకునే లీవన్ జానీ, సావిత్రిలకు నలుగురు సంతానం. వారిలో ముగ్గురు ఆడ సంతానం ఒక మగసంతానమై ఉన్నారు. లివన్ జానీ కుమార్తెలు అయినా లక్ష్మీ జానీ (13) రాధా జానీ (12) ఇద్దరూ బుధవారం ఉదయం దొనబండ రాతి క్వరిలోని నీటి గుంటలో మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

# పల్నాట బాంబుల కలకలం

టీడిపి శ్రేణులపై కాపు కాసి సోమవారం రాత్రి దాడి చేయటం జరిగింది. ఈ దాడిలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు మరో ఇద్దరికి గాయాలు పాలయ్యారు. దైద గ్రామంలో పోలీస్ పికెట్ ఉన్నప్పటికీ ఈ దాడి జరగటం చర్చనీయాంశంగా మారింది. పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారన్న అక్కసుతో వైసిపి శ్రేణులు ఆంజనేయ రెడ్డి ఇంటిపై రాళ్ల దాడి చేశారు. బుధవారం శిరిగిరిపాడు ఎన్నికల ప్రచారములో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమ, రెంటచింతల మాజీ ఎంపీపీ చౌడేశ్వరి పై బుధవారం దాడి చేశారు. ఈ దాడులు చూస్తుంటే సమస్యాత్మక నియోజక వర్గాలు అని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయి పోలీసు అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ప్రజలు అగ్రహారం ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి, నాగార్జునసాగర్, వెల్దుర్తి మండలాలలోని పోలీసు అధికారులు పారదర్శకంగా పనిచేయకుండా అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, మాచవరం మండలాల పోలీసు అధికారులు సైతం అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారు అని ప్రతిపక్షాలు ప్రజలు ఆరోపిస్తున్నారు. కేంద్ర సాయుధ బలగాలు గత కొన్ని రోజులుగా పల్నాడులోని వివిధ గ్రామాలలో కవాతులు నిర్వహించి, ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చెప్తున్నా గత మూడు రోజులుగా జరుగుతున్న వరుస దాడులు ప్రతి దాడులతో పల్నాటి ప్రజలు ధైర్యం కోల్పోతున్నారు. క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించకపోవడం వల్ల ఈ దాడులు జరుగుతున్నాయని ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పలనాటి ప్రాంతంలో ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా జరగాలని ప్రజలు, శాంతి కాముకులు ఆకాంక్షిస్తున్నారు.

## బాంబులు, మారణాయుధాలు స్వాధీనం

**విశాలాంధ్ర-దుర్గి** : పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో బుధవారం పోలీసులు బాంబులు, మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ కోటయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని జంగమహేశ్వరపాడు గ్రామంలో వాటర్ ట్యాంక్ దగ్గర నిర్మాణంలో ఉన్న ఒక ఇంట్లో(గుమ్మా నాగరాజు) నాటు బాంబులు, మారణాయుధాలు ఉన్నాయన్న కారంపూడి సీఐ బి.చినమల్లయ్య సమాచారం మేరకు సిబ్బందితో వెళ్ళి పరిశీలించామని తెలిపారు. ఈ పరిశీలనలో అక్కడ 17 నాటు బాంబులు, 3 వేట కొడవల్లు, 3 బరిసెలు, ఒక చిప్ప గొడ్డలి, 10 ఇనుపరాడ్లను గుర్తించామన్నారు. ఘటనాస్థలికి బాంబు స్క్వాడ్ టీమ్ వచ్చి బాంబులను నిర్వీర్యం చేశారు. గుమ్మా నాగరాజు అనే వ్యక్తి టీడీపీ సానుభూతిపరుడై 4 సంవత్సరాలుగా మాచర్ల మండలం అలుగురాజుపల్లి గ్రామంలో ఉంటున్నాడని, ఆ ఇంట్లో ఎవరులేరని, దీనిపై విచారించి నిజమైన దోషులను గుర్తిస్తామన్నారు. మండలంలో ఇటువంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఘటనాస్థలానికి గురజాల డీఎస్పీ పల్లపు రాజు సందర్శించి పరిశీలించారు.

## క్వారీ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

బట్టలు ఉతికేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు అక్కాచెల్లెళ్లలో ఒకరు నీటి గుంటలో పడిపోవడంతో ఆమెను కాపాడేందుకు మరొకరు నీటి గుంటలో దిగటంతో లోతు ఎక్కువగా ఉండటంతో ఇద్దరు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ ఏడాది లక్ష్మీ జానీ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి పూర్తి చేయగా, రాధా జానీ 8వ తరగతి పూర్తి చేసి వేసవి సెలవులతో ఇంటి వద్ద తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. బట్టలు ఉతికేందుకు వీరితో పాటు బంధువుల పిల్లవాడు చంటి నీ తోడు తీసుకుని వెళ్లారు. లక్ష్మీ జానీ, రాధా జానీ, ఇద్దరు నీటిలో మునిగిపోవడంతో అది గమనించిన చంటి వెంటనే ఇంటికి వెళ్లి సమాచారం అందించడంతో హుటాహుటిన తల్లిదండ్రులు బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే నీటిలో మునిగిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు ప్రాణాలు విడిచారు. వీరి తల్లిదండ్రులు స్వగ్రామం ఒరిస్సా రాష్ట్రం. పొట్టకూటి కోసం 30 సంవత్సరాల క్రితమే దొనబండ ఏరియాకు వచ్చి కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నీటి గుంటలో మునిగిన ఇద్దరు చిన్నారుల మృతదేహాలను బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

# సున్నిత పరిపాలనే లక్ష్యం

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్)** : బిజెపి రాక్షస పాలన చర నుండి రక్షించి సున్నిత పరిపాలనే లక్ష్యంగా కాంగ్రెస్, ఇండియా కూటమి ఉందని కాంగ్రెస్ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరు భార్గవ్ అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్ లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో భార్గవ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కేజీ నుండి పిజి వరకు,యువత ఉపాధి కొరకు కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టో ప్రజల్లో సానుకూల స్పందన ఉందన్నారు. 10 తేదీ(శుక్రవారం) సాయంత్రం 6 గంటలకు జింఖాన గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అఖిలభారత అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా పాల్గొని ప్రసంగిస్తారని,ఈ బహిరంగ సభను కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు,ఐజేయూ సభ్యులు ఎస్ కే బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి పాల్గొన్నారు.అనంతరం భార్గవ్‌కు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.

# ఇండియా కూటమితోనే ప్రజాస్వామ్యానికి రక్షణ

పరిష్కరించటానికి కృషి చేసే కార్మిక నాయకుడు జి.కోటేశ్వరరావుకు కార్మికు లందురూ ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు కోరారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ భవన నిర్మాణ కార్మికులతో ఒన్‌టౌన్ నెహ్రూబొమ్మ సెంటర్, విద్యాధరపురం చెరువు సెంటర్‌లలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కంకి-కొడవలి గుర్తుపై ఓట్లు వేసి జి.కోటేశ్వరరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సీహెచ్‌వీ రమణ, రామస్వామి, ప్రభుదాసు, నాగేశ్వరరావు, ఏసులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రదర్శనకు తరలివెళుతున్న సీపీఐ 35వ డివిజన్ నాయకులు:** కాంగ్రెస్, సీపీఎం పార్టీలు బలపరిచిన సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ స్వాతి థియేటర్ వద్ద నుంచి జరగనున్న భారీ ప్రదర్శనలో 35వ డివిజన్ స్థానిక సీపీఐ నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. 35 డివిజన్ కార్యదర్శి పొలిమేర తాతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐ నాయకులు రామ కృష్ణ, రవి, లక్ష్మీ దుర్గమ్మ అంజలి తదితరులు పెద్ద సంఖ్యలో డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**FORMAT C-1**

**(For Candidate to publish in Newspapers, TV)**

**Declaration about criminal cases:**

As per the Judgment dated: 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **Jogi Ramesh**

Name of the Political Party : Yuvajana Sramika Rythu Congress Party
**(Independent candidates should write 'Independent' here)**

Name of the Election : Legislative Assembly of Andhra Pradesh

*Name of the Constituency : **78-Penamaluru**

I, JOGI RAMESH (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| S.No | Name of Court | Case No. and Status of Case | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | FIR No:923/2021, TADEPALLI PS Case is under Investigation and Accused Pending FIR No: 605/2017, IBRAHIMPATNAM PS Case is under Investigation and Accused Pending | U/s. 143,506,324,188,269,270 R/W 34 IPC (DHARNA CASE) |
| 2 | NOT APPLICABLE | FIR No:180/2018, IBRAHIMPATNAM, PS Case is under Investigation and Accused Pending | U/s. 143,188,342,353,452,290,506, R/W 149 IPC& Sec 7(1) CRPC (DHARNA CASE) |
| 3 | HON'BLE SPECIALMOBILE COURT MACHILIPATNAM | CR.NO.171/2018 U/S 341,143,506 R/W 149 IPC & Sec30 of police Act | u/s 341,143,506,r/w 149 IPC &sec30 of police act (DHARNA CASE) |
| 4 | NOT APPLICABLE | FIR No:115/2018, IBRAHIMPATNAM PS Case is under Investigation and Accused Pending | U/s. 353,143,R/W 149 IPC (DHARNA CASE) |
| 5 | NOT APPLICABLE | FIR No:96/2018, IBRAHIMPATNAM PS Case is under Investigation and Accused Pending | U/s. ,143,506,324,188,269,270 R/W 34 IPC (DHARNA CASE) |
| 6 | NOT APPLICABLE | Pending FIR No: 605/2017, IBRAHIMPATNAM PS Case is under Investigation and Accused Pending | U/s. 143, 145,147.148, 290,341,353,149 OF IPC &30 OF POLICE ACT (DHARNA CASE) |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- JOGI RAMESH**
**78-Penamaluru**
**Assembly Constituency**
**(Andhra Pradesh)**

# ఆటోలో తరలిస్తున్న తెలంగాణ మద్యం సీజ్

### సెబ్ దాడులలో 300 మద్యం సీసాలు, ఆటో స్వాధీనం

**విశాలాంధ్ర-జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలో బుధవారం జరిపిన దాడుల్లో భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నామని సెబ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలిపారు. కోదాడ నుండి షేర్ మొహమ్మద్ పేటకు ఆటోలో అక్రమంగా 300 మద్యం సీసాలను తరలిస్తున్న పగిడిపర్తి రాము అనే వ్యక్తిని రామచంద్రునిపేట గ్రామంలో అరెస్టుచేసి అతని వద్ద నుండి 300 మద్యం బాటిల్స్ ను మరియు ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో జగ్గయ్య పేట సబ్ స్టేషన్ సిబ్బంది, బోర్డర్ మొబైల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమిని ఓడించండి

**విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్):** దేశ ప్రజలపై ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారాలను భారీగా పెంచుతూ, ప్రభుత్వ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెడుతూ, అపర కుబేరులకు పన్నుల రాయితీలు, రుణ మాఫీలు కల్పిస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని దానితో జతకట్టిన తెలుగుదేశం, జనసేన కూటమిని ఓడించాలని సిపిఐ ఎమ్.ఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి ఏ. రవిచంద్ర పిలుపునిచ్చారు. ఒక ప్రక్క ప్రజలపై భారాలు వేస్తూ, మరో ప్రక్క మత తత్వాన్ని రెచ్చగొడుతూ, ఇంకో ప్రక్క ఫాసిస్టు విధానాలతో ప్రజలపై నిర్బంధాలను ప్రయోగిస్తున్న బిజెపి రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తున్నదని, ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి తొక్కి వేయాజుస్తున్న బీజేపీని దానితో జత కట్టిన పార్టీలను ఓడించాలని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఎన్నికల సమయంలో నాటకీయ వ్యతిరేకత చూపిస్తూ అనంతరం బిజెపితో కుమ్మక్కు అవుతున్న వైసిపి పార్టీ ని కూడా ఈ ఎన్నికల్లో తిరస్కరించాలని విజయవాడ సెంట్రల్, తూర్పు, పశ్చిమ మూడు నియోజకవర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ మూడు నియోజక వర్గాల్లో ప్రజాస్వామ్య శక్తులకు, ఫాసిస్టు వ్యతిరేక పోరాట శక్తులకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ పిలుపుతో కూడిన కరపత్రాలను విస్తృతంగా నగరంలో పంచుతూ ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నట్లుగా రవిచంద్ర ప్రకటించారు.

# 1,128 సీ-విజిల్ ఫిర్యాదుల పరిష్కారం

### కలెక్టర్ ఎస్. డిల్లీరావు

**విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) :** జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(ఎంసీసీ) అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా వచ్చిన 1,131 ఫిర్యాదుల్లో 1,128 ఫిర్యాదుల పరిష్కారమయినట్లు, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్(ఎన్‌జీఎస్‌పీ) తదితర మార్గాల ద్వారా మొత్తం వచ్చిన 2,867 ఫిర్యాదుల్లో 2,782 ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ పూర్తయిందని, మిగిలినవి పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఓటరు హెల్ప్‌లైన్(1950) ద్వారా వచ్చిన 571 ఫిర్యాదుల్లో 571 ఫిర్యాదుల పరిష్కారమయ్యాయన్నారు. ఎన్‌జీఎస్‌పీ ద్వారా వచ్చిన 911 ఫిర్యాదుల్లో 840 ఫిర్యాదులను పరిష్కరించగా వాట్సాప్ నంబరు(9154970454) ద్వారా వచ్చిన 48 ఫిర్యాదుల్లో 46 ఫిర్యాదులు, కాల్ సెంటర్(0866-2570051) ద్వారా వచ్చిన 27 ఫిర్యాదుల్లో 27 ఫిర్యాదులు పరిష్కరించినట్లు తెలిపారు. కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(సీఎంఎస్) ద్వారా వచ్చిన 87 ఫిర్యాదుల్లో 82 ఫిర్యాదులు, సీఈవో మెయిల్స్ ద్వారా వచ్చిన 16 ఫిర్యాదుల్లో 14 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో మీడియా మానిటరింగ్ ద్వారా 76 అంశాలకు సంబంధించి 74 అంశాలను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి నాణ్యతతో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# ఎన్నికల్లో ప్రిసైడింగ్ పాత్ర కీలకం

**విశాలాంధ్ర-గుడివాడ :** సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికా రుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం స్థానిక వి.కె.ఆర్, వివిఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరి యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిఓలకు, ఏపీవోలకు పోలింగ్ నిర్వహణలో ముఖ్యాంశాలు తెలిపారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ పోలింగ్ ముందు రోజు రిసెప్షన్ సెంటర్‌కు సకాలంలో చేరుకోవాలని, ఆలస్యంగా వస్తే రిజర్వులో పెడతారనే అపోహలు వీడాలని, ఆలస్యంగా వచ్చిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తారని అన్నారు. దివ్యాంగులు, గర్భవతులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాల అనారోగ్య సమస్యలు గల వారికి మాత్రమే మినహాయింపు ఉంటుందని, చిన్న చిన్న అనారోగ్య కారణాలతో మినహాయింపు కోరవద్దని సూచించారు. అన్ని విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పిస్తారని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, పోలింగ్ విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

**పాస్‌పోర్ట్ పోయినది**

గుంటూరు సిటీ, నల్లపాడు, మున్సిఫ్ గారి వీధి, డోరు.నెం.3-38రు కాపురస్తులు వంగర కోటేశ్వరరావు గారి కుమారుడు **వంగర వీర కుమార్** (సెల్: 93928 76102) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.**K8561490** ఒరిజినల్‌ను నల్లపాడు లోని ఫ్యూచర్ ఫోకస్ ఉమెన్స్ కాలేజీ సమీపంలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియ జేయగలరు.

**CHANGE OF NAME**

I, **ANUMALA SETTY VENKATA HIMAVATHI** (Old Name), W/o. **ANUMALASETTY SRINIVASA RAO**, Resident of Flat No.405, Door No.8-6-1, Bommarillu Apartment, 5th Line, Nehru Nagar, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **ANUMALASETTY VENKATA HYMAVATHI** (New Name) W/o. **ANUMALASETTY SRINIVASA RAO.** Hereafter my name is known as **ANUMALASETTY VENKATA HYMAVATHI** (New Name) W/o. **ANUMALASETTY SRINIVASA RAO.**

**CHANGE OF NAME**

I, **U R N SRIGODHA** (Old Name), D/o. **UDAMALA RANGANATHA RAGHAVENDRA,** Resident of D-41, S V N Colony 7th Line, Opp: Park, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name as **UDAMALA NAGA SRI GODHA** (New Name) D/o. **UDAMALA RANGANATHA RAGHAVENDRA.** Hereafter my name is known as **UDAMALA NAGA SRI GODHA** (New Name) D/o. **UDAMALA RANGANATHA RAGHAVENDRA.**

**CHANGE OF NAME**

I, **BOYAPATI VENKATESWARLU, S/o Sri Ramaiah, aged 41 years,** R/o. D.No.5-10, K.M Agraharam Village, Mulakaluru Post, Narasaraopet Mandal, Palnadu Dist., Andhra Pradesh, India. hereby state that according to my Aadhar, PAN & Bank Account my actual name is **BOYAPATI VENKATESWARLU. But** in my Passport bearing **No: K8598524** due to mistake my name mentioned as **BOYAPATI VENKATESWARA RAO.** I declare that my correct name is **BOAYAPATI VENKATESWARLU.** I request concerned authorities to change my name from **BOYAPATI VENKATESWARA RAO to BOYAPATI VENKATESWARLU**

**Format C-1**

**(for candidate to publish in Newspapers, TV)**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **KESINENI SRINIVAS (NANI), 48-16-11/3B, Mahanadu Road, Autonagar, Vijayawada-7**

Name of political party : **Yuvajana Sramika Rythu Congress party**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTIONS - 2024**

*Name of Constituency : **12-VIJAYAWADA PARLIAMENTARY CONSTITUENCY**

**I KESINENI SRINIVAS (NANI)** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal cases**

| SL No. | Name of the Court | Case No. and date | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **High Court of Andhra Pradesh, Amravathi** | **FIR 20/2020 of Krishna Lanka PS. Dated 10/1/2020** | **Stay orders by Hon. High Court of AP Vide I.A. No 1/2020, CRLP No. 643/2020, 644/2020, 645/2020 dated 5/2/2020, 18/2/2020 and 24/6/2020 and Interim Order dated 7/10/2020. Interim Orders shall remain in force until further orders.** | **Sec 353, 143, 341, 188 r/w Sec 149 of IPC.** **Unlawful assembly, deter public servant's discharge of duty, disobedience to Order duly promulgated by public servant at the CAR HQ gate during capital city agitation.** |

**(B)** Details about cases of conviction for criminal offences

| SI. No. | Name of Court & Date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | **Nil** | **Not applicable** | **Not applicable** |

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

## సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్

**విశాలాంధ్ర-చల్లపల్లి :** పేదలు, బడుగు, బలహీన, వర్గాల వారు బాగుపడాలి అంటే అవనిగడ్డ శాసనసభ స్థానానికి పోటీ చేస్తున్న సీపీఐ, సీపీఎం బలపరిచిన కాంగ్రెస్ తరుపున ఇండియా కూటమి అభ్యర్థి అందే శ్రీరామమూర్తిని గెలిపించాలి సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ కోరారు. ఇండియా కూటమి అభ్యర్థి అందే శ్రీరామమూర్తి గెలుపు కోరుతూ బుధవారం కోడూరు శివారు దింటిమెరక గ్రామం నుండి సెంటరు మీదుగా గంగానమ్మగుడి వరకు కాలినడకన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటరులో అడ్డాడ ప్రసాద్ మాట్లాడుతూ మోది పాలన కార్పోరేటు పాలన అని పేదలు, బడుగు, బలహీన, వర్గాల వారికి ఆయన చేసింది ఏమిలేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసపూరిత హామీలతో తప్పుత్రోవ పటిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# మోదీ జగన్ నటనాసార్వభౌములు

## మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవాని

**విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో మోదీ, జగన్ నటనాసార్వభౌములని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవాని అన్నారు. బుధవారం 38వ డివిజన్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇండియా కూటమి అభ్యర్థులకు అఖండ విజయాన్ని చేకూర్చాలని, సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జీ కోటేశ్వరరావు కంకి కొడవలి గుర్తుపై, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వల్లూరు భార్గవ్ హస్తం గుర్తుపై అమూల్యమైన ఓట్లు వేసి వీరిద్దరికీ అఖండ విజయాన్ని చేకూర్చాలని ఇంటింటికి కరపత్రాల ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా భవాని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రత్యేక హోదా, యువతకు ఉపాధి అవకాశాలు ఉసేత్తకుండా రామభజన చేస్తూన్నారనారు. రాష్ట్రంలో జగన్ ప్రతిపక్షంలో ఉండగా అమరావతే రాజధాని అని, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అంటూ రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. మోదీ జగన్ వీరిద్దరూ మరలా అధికారంలోకి వచ్చేందుకు ప్రజల ముందు నటనాసార్వభౌములుగా తమ ప్రావీణ్యతను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ప్రజలకు సంక్షేమాభివృద్ధి కోసం సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ ఇండియా కూటమిగా ఏర్పడి సార్వత్రిక ఎన్నికలలో మీ ముందుకు వస్తున్నారని వీరందరినీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ, పి రాణి, తమ్మిన దుర్గ, డి సీతా రావమ్మా, డి రమణమ్మ, బి శాంత, వెలాంగని రాణి, కొట్టు విజయ, సి హెచ్ పార్వతీ, దేవుడమ్మ, తాడి శివలీల, భువన సుందరి, అప్పికొండ లక్ష్మి, కల్యాణి, అనసూయ, మణి కుమారి తదితరులున్నారు.

# 35వ డివిజన్‌లో సీపీఐ ప్రచారం

**విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్):** సీపీఐ 35వ డివిజన్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి జీ కోటేశ్వరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి కరపత్రాల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు కరవది సుబ్బారావు, బుట్టి రాయప్ప, కొడాలి ఆనందరావు, కొండపల్లి కృష్ణ, కొండేటి శ్రీనివాసరావు, పెయ్యల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, గేరా దేవరాజు, పీ తాతారావు, స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాగునీటి కోసం ప్రజల ఇబ్బందులు

**విశాలాంధ్ర-నందిగామ:** నందిగామలో ఎన్నడూ లేని విధంగా నందిగామకి నీటి కరువు వచ్చింది. భూగర్భ జలాలు సైతం ఇంకిపోయాయి. రెండు రోజులకు వచ్చే నీటి కొళాయిలు 15 రోజులు అవుతున్నా గాని రావడం లేదు. దీనికి కారణం మన నందిగామ ప్రజలకి బాగా తెలుసు గత ప్రభుత్వంలో ఎంత పెద్ద సమస్య ఉన్న ఒక వారం లో మంచి నీరు ప్రతి ఇంటికి వచ్చేవి ఇప్పుడు గమనిస్తూనే ఉన్నారు. అసలు ఇంత నీటి సమస్య ఎలా వచ్చింది రైతుపేట కొన్ని అక్రమ కట్టడాల వాళ్ళ ఇంకుడు గుంటలు లేని అపార్ట్మెంట్స్ ప్లానింగ్ లేకుండా పర్మిషన్ ఇవ్వడం వల్ల ఇప్పుడు నందిగామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయ నాయకులు మీ స్వలాభాల కోసం కాకుండా నందిగామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏ పని అయినా చేయాలని నందిగామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యతో పాటు ఆటలు ముఖ్యం

**విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) :** చిన్నారులు విద్యతో ఆటు శారీరక ఆరోగ్యంపై కూడా దృష్టి సారించి సెలవుల్లో ఆనందంగా స్పోర్ట్స్ ఆడుతూ గడపాలని కోరుకుంటున్నట్లు విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేంద్ర ఎ. పాటిల్ తెలిపారు. బుధవారం రైల్వే మినీ స్టేడియంలో పిల్లల కోసం స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. విజయవాడ డివిజన్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ ద్వారా పిల్లలలో శారీరక దృఢత్వం మరియు జట్టుకృషిని ప్రోత్స హించడం దీని లక్ష్యం అన్నారు. రైల్వేలు పిల్లలలో క్రీడలు,శారీరక దృఢత్వాన్ని పెం పొందించడానికి కట్టుబడి ఉన్నాయన్నారు. రైల్వే స్టేడియంలో చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ కోర్టును డీఆర్ఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్, డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్,వల్లేశ్వర బి తోకల, సీనియర్ డివిజనల్ సేఫ్టీ అధికారి ప్రశాంత కుమార్, డివిజనల్ ఇంజనీరు (తూర్పు) కె.శ్రీధర్,స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ శరత్ చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.


## FORMAT C-1
### (For Candidate to publish in Newspapers, TV)
### Declaration about criminal cases

(As per the Judgment dated: 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **UDAYA BHANU SAMINENI,** S/o. (Late) Samineni Viswanadham, 13-52, near Mahalakshmi Temple, Jaggayyapet, NTR Dist. Andhra Pradesh - 521175.

Name of the political party : **Yuvajana Sramika Rythu Congress Party**

Name of the Election : **Legislative Assembly of Andhra Pradesh**

*Name of the Constituency: **84 - Jaggayyapeta**

**I, Udaya Bhanu Samineni** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending Criminal Case**

| Sl. No. | Name of Court | Case No. & Date | Status of case(s) | Section(s)of concerned Acts/Codesinvolved (giveno. of the Section, e.g. Section....of IPC, etc.) |
|---|---|---|---|---|
| 1. | Additional Metropolitan Magistrate-IV Court, Vijayawada | FIR No. 605/2017 Ibrahimpatnam Police Station CC Awaited (CF No 759/2020) | Pending | Sec. No. 143, 147, 145, 341, 353, 290, 149,148 IPC, 30CPA, 7(1) CLA-1932 |
| | Brief description of offence | DHARNA CASE FIR No.605/2017: All the accused committed Dharna and caused obstructions to the public and also traffic to protest against Government and allegedly have been committed an offences. | | |

**(B) Details about cases of convention for criminal offences**

| Sl. No. | Name of Court | Descriptionof offence(s) &Punished imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NILL | NILL | NILL |

In the case of election to Council of States or election to Legislative Council by MLA's Mention the election Concerned in place of name of Constituency

Sd/- **UDAYA BHANU SAMINENI**

84-Jaggayyapet Assembly Constituency

## కాంగ్రెస్ అభ్యర్థి చంద్రపాల్‌ను గెలిపించాలి

**విశాలాంధ్ర- సత్తెనపల్లి :** సీపీఎం, సీపీఐ బలపరిచిన సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చుక్క చంద్ర పాల్‌తో కలిసి పాకాల పాడూ, రెంటపాళ్ల, గ్రామాలను సందర్శించి ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చుక్కచంద్రపాల్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేస్తుందని, కార్మికులను, కర్షకులను, ఆర్థిక పరిస్థితిని దిగజార్చాయని, కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఏ ఆట ఆడమంటే ఆట ఆడి ప్రజలను ఆర్థిక పరిస్థితిని, దిగజార్చుతాయని, రేపు 13న జరగబోయే ఎన్నికల్లో సీపీఎం, సీపీఐలు బలపరిచిన నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి సీపీఐ నాయ కులు పి ఇర్మియా మాట్లాడుతూ, రెండుసార్లు బీజేపీ మ్యానిఫెస్టోలో ఉన్నది ఏది అమలు జరపలేదని, అమలు జరపాలంటే అది ఇండియా కూటమికే సాధ్యమని మీరందరూ ఆలోచించి ఇండియా కూటమి తరపున సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న చుక్క చంద్రపాల్‌ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, ముప్పాళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కోట ఆనంద్, సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు మంగళపూర్ శంకర్, సీపీఐ నాయకులు ఇర్మీయ, తిరుపతిరావు, సీపీఎం నాయకులు మక్కపాటి నరసింహారావు, బొల్లెపల్లి రామారావు, చలువాది లక్ష్మీనారాయణ, రావూరి పూర్ణచంద్రరావు, కె ముసరారి, దుగ్గిమేరెమ్మ, సేవాదళ్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సిద్దల మోహన్‌రావు, జెట్టి శేఖర్, జక్రయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిన్నెల్లికి మద్దతుగా ప్రచారం

**విశాలాంధ్ర-దుర్గి:** మండల పరిధిలోని ఆత్మకూరు, పోలేపల్లి గ్రామాల్లో మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించాలని తల్లి పిన్నెల్లి రాములమ్మ, చెల్లెలు జవ్వాజి నాగమణి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## 13 మంది ఇంటి వద్దే ఓటు వినియోగం

**విశాలాంధ్ర-దుర్గి :** మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలంలో 13 మంది ఇంటి వద్దే ఓటు వేసినట్లు మండల సహాయ ఎన్నికల అధికారి జి.రజని కుమారి బుధవారం తెలిపారు. వయోవృద్ధులు 5 మంది, దివ్యాంగులు 8 మంది ఉన్నారు. వీరంతా ఫారం 12డి ధరఖాస్తు చేసుకున్నారు. బుధవారం వీడియోగ్రాఫర్ సమక్షంలో వారంతా తమ నివాసాలు వద్ద ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆమె తెలిపారు.

## యాదవులంతా టీడీపీ కూటమి వైపే

**విశాలాంధ్ర-తాడేపల్లి :** యాదవులంతా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వైపే ఉన్నారని యాదవ సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం సాయ ంత్రం తాడేపల్లి పోలకం పాడు కార్యాలయంలో యాదవుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతి నిధి దానబోయిన సుందర రావు యాదవ్, నియోజక వర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులంటేనే టీడీపీ, టీడీపీ అంటేనే యాదవులని ఈ కార్యక్రమంలో అల్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL**
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

**O.A. No. 1242 / 2023**

**Between :**
STATE BANK OF INDIA,RACPC Branch, Kannavari Thota,Guntur City, Rep by its Chief Manager/ Authorized Officer,Yasoda Krishna Rao, S/o. Raghavaiah. ...Applicant

AND

Vadlamudi Sambasiva Rao, S/o.Vadlamudi Narasimha Rao. ...Dependent

To,
Vadlamudi Sambasiva Rao, S/o.Vadlamudi Narasimha Rao,R/o.Flat.No.301, SNL Meridian, Near Venkateswara Swamy Temple-522004

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **15-05-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM**

## మధర్ థెరిస్సా కాలనీలో జొన్న శివశంకరరావు ఎన్నికల ప్రచారం

**విశాలాంధ్ర-తాడేపల్లి :** నిత్యం ప్రజల కోసం పోరాడే జంగాల అజయ్ కుమార్‌ని జొన్న శివ శంకరరావులను గెలిపిస్తే జనానికి మేలు జరుగుతుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. బుధవారం ఎంటీ ఎంసీ పరిధిలోని కుంచనపల్లి మదర్ థేరిసా కాలనీలో ఇండియా కూటమి సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన మంగగిరి సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకర రావుతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వరంగ పరిశ్ర మల మనుగడకు, అధిక ధరల నియంత్రణకు ఇండియా కూటమి అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి రాజధాని కావాలన్నా, పోలవరం నిర్మాణం పూర్తి కావాలన్నా ఇండియా కూటమి అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ విభజన హామీలు అమలు, ఏపీకి ప్రత్యేక హోదా, స్టీల్‌ప్లాంట్ వంటి ప్రభుత్వరంగ సంస్థ పరిరక్షణ ఇండియా బ్లాక్ విజయంతోనే సాధ్యమని అన్నారు. సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీని, దానికి మద్దతు ఇస్తున్న పార్టీలను చిత్తుగా ఓడించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారాలను మోపి వారి జీవన ప్రమాణాలు దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ఇండియా కూటమి బలపరిచిన సీపీఎం మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్న శివశంకరరావుకి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని, సీపీఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌కి కంకి, కొడవలి గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జాలాది జాన్ బాబు, తుడిమెల్ల వెంకటయ్య, కాసా రాంబాబు, మహంకాళి సుబ్బారావు, నరసింహారావు, సీపీఎం నాయకులు కాజా వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## Format C-1

**(for candidate to publish in Newspapers, TV)**

***Declaration about criminal cases***

Name and address of candidate: **Jangala Ajay Kumar**
Name of political party: **Communist Party of India**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **General Election- 2024**
*Name of Constituency: **13- Guntur Parliamentary Constituency**

**1. Jangala Ajay Kumar** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Name of the District | Name of the PS | Cr.No.& Sec of Law | Present Status of the case |
|---|---|---|---|---|
| 1 | Guntur District | Lalapet PS | Cr.No.193/2016 U/s 143, 341 r/w 34 IPC | Withdrawn |
| 2 | | Old Guntur PS | Cr.No.383/2012 U/S 143, 283, 427 r/w 149 IPC | ACQ |
| 3 | | Nagarampalem PS | Cr.No.184/2016 U/s 188, 143, 341 r/w 34 IPC | UN |
| 4 | | Nagarampalem PS | Cr.No.252/2018 U/s 188, 143, 341, 353 r/w 149 IPC | UI |
| 5 | | Nagarampalem PS | Cr.No.105/2021 U/s 188, 143, 341 r/w 34 IPC | UI |
| 6 | | Arundelpet PS | Cr.No.222/2007 U/s 309 IPC | AD |
| 7 | | Arundelpet PS | Cr.No.108/2009 U/s 188, 283 IPC | ACQ |
| 8 | | Arundelpet PS | Cr.No.474/2018 U/s 188, 143, 341 IPC | ACQ |
| 9 | | Arundelpet PS | Cr.No.703/2020 U/s 188, 269, 270, 283 IPC and Scc.3 E.D Act, 51 D.M Act | U1 |
| 10 | | Arundelpet PS | Cr.No.407/2023 U/Sec 188, 341, 143, 147 r/w 149 IPC | U1 |
| 11 | | Mangalagiri Rural PS | Cr.No.467/2023 U/s 188, 143, 336, 341, 504 r/w 149 IPC | U1 |
| 12 | | Thulluru PS | Cr.No.209/2015 U/s 143, 341, 506 IPC | ACQ |
| 13 | | Thulluru PS | Cr.No.103/2012 U/s188, 143 341 r/w 149 IPC | U1 |
| 14 | | Thulluru PS | Cr.No.56/2023 U/s 143, 427, 120 r/w 511 IPC and Sec.3 of PDPP Act | U1 |

The above furnished data belongs to the territorial jurisdiction of Guntur District only.

**Jangala Ajay Kumar**
**13- Guntur Parliamentary Constituency**

## Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: **KODALI SRI VENKATESWARA RAO (NANI)**, S/o (Late) Kodali Arjuna Rao, aged 52 years, resident at D. No: 10/154-D4, 2nd Lane, Rajendra Nagar, GUDIVADA- 521301, Krishna District, Andhra Pradesh.
Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party.**
Name of Election : Andhra Pradesh Legislative Assembly.
Name of Constituency : 72 –Gudivada.

I **KODALI SRI VENKATESWARA RAO (NANI),** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

**(A) . Pending Criminal Cases.**

| Sl. No. | Name of the court | Case No. and Dated | Status of the case | Sections of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Criminal Appeal No CRLA/133/2012 XI Additional District Judge, Gudivada | 91/2005 Mudinepalli PS, Mudinepalli | Appeal Pending against the order of the Honble Judicial 1st class Magistrate court , kaikuluru. | 152,353,426 of IPC Public Duty obstruction |
| 2 | CC No. 44/2018 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's) | 191/2016 Suryaraopet Police Station, Vijayawada | Case is disposed on acquittal on 11-07-2023 | 143,291,341,188 R/W 149, 32 of IPC Unlawful Assembly |
| 3 | CC No: 46/2018 ( Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's) | 172/2016 Governerpet Police Station Vijayawada | Case is disposed on acquittal on 23-05-2023 | 143, 290, 188,341 R/W 34 of IPC Unlawful Assembly |
| 4 | CC No: 27/2018 ( Addi tional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's) | 473/2015 Krishnalanka Police Station Vijayawada | Case is disposed on acquittal on 17-03-2024 | 341, 188, 290 of IPC Wrongfully restrain of free flow of traffic, Then disobeying of lawful orders promulgated by the police officer causing public nuisance |
| 5 | CC No: 2/2022 (Additional district Judge Vijayawada (Special Court for elected MLA's and MP's) | 215/2018 1 Town Police Station Gudivada | Case is disposed on acquittal on 04-01-2024 | 143, 147, 353 R/W 149 of IPC Unlawful Assembly |

**(B) Detials about cases of conviction for criminal offences**

| Sl. No | Name of Court &date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum PunishmentImposed |
|---|---|---|---|
| 1 | Hon'ble First Class Judicial Magistrate Court, Kaikaluru | Public Duty Obstruction (Sec. 152,353,426 of IPC)Sentenced to RI for a period of One Year and fine of Rs.1,000/- U/s 353 and Rs.1,000/- U/s 426 (Sentenced stayed by Appellate Court ) | RI for a period of 1 Year U/S 353 of IPC and fine of Rs. 1,000/- for U/s 353 and 1,000/ - fine for U/s 426 (Appeal Pending with 11th district Judge Court, Gudivada |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

## సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా తనను గెలిపించాలని ఏంసీపీఐ (యూ)పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అమర్తలూరి వెంకటేశ్వరరావు గుంటూరు పార్లమెంట్ ఓటర్లకు అభ్యర్థించారు. ఈ మేరకు బుధవారం నగరంపాలెంలో ఉన్న ఏంసీపీఐ (యూ) కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అమర్తలూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారుణంగా విఫలమ య్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరితో పెరుగుతున్న పెట్రోలు, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని దుయ్యబట్టారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద చట్టాలను ప్రవేశపెడుతూ మైనారిటీ, దళిత వర్గాలను అణచివేసే ధోరణతో ఉన్నట్లు ఆయన తెలిపారు. నిరంతరం ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు జరిపే తమను చట్టసభలకు పంపిస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారవుతాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏంసీపీఐ (యూ) రాష్ట్ర మహిళా కార్యదర్శి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా : జోషి రంగనాథ్

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పశ్చిమ నియోజకవర్గంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని జై భారత్ నేషనల్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకుపల్లి జోషి రంగనాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న జై భారత్ నేషనల్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జై భారత్ నేషనల్ పార్టీ మేనిఫెస్టోను జోషి రంగనాథ్ ఆ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం చెరుకుపల్లి జోషి రంగనాథ్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ న ఎన్నికలలో టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపిస్తే గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి కేంద్రం గా చేస్తానన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో నేటి సమ స్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని ఆయన వెల్లడించారు. సమావేశంలో జై భారత్ నేషనల్ పార్టీ కో-ఆర్డినేటర్ సాయి తరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం

**విశాలాంధ్ర-మంగళగిరి:** మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్యని పురస్కరించుకోని బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యజ్ఞం నిర్వహించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ శివాలయంలో ప్రతి నెలలో అమావాస్య తర్వాత వచ్చే ఒక ఆది వారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటిశివ సత్యనారాయణ, నంగళం ప్రసాద్, జూట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, గూండా రామాంజనేయులు, దుంపల సాములు, దామర్ల వీరాస్వామి, నాగరాజు, ఖగ్గా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL**
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

**O.A. No. 1328 / 2023**

**Between :**
INDIAN BANK, Brodipet Branch,Brodipet, Guntur, Rep. by its Chief Manager. ...Applicant
AND
Perumalla Raghava Rao, S/o.Perumalla Satya Narayana & Others. ...Dependents
**To,**
**D-1:**Perumalla Raghava Rao, S/o.Perumalla Satyanarayana,R/o. Dr. No.5-55-83/2, 4/18-19 line, Brodipet, Guntur - 522002.
**D-2:** Koppuravuri Chandrasekhar Mallikarjuna Rao, S/o. Channakesava Rao,R/o. D.No.5-29, Shivalayam Street, Old Town, Macherla-522426.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **24-05-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM**

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

**విశాలాంధ్ర-తెనాలి :** ఇండియా కూటమి బలపరిచన తెనాలి నియోజకవర్గ సీపీఐ (యం.యల్) లిబరేషన్ పార్టీ అభ్యర్థి కామ్రేడ్ చావలి గోపాల్‌ను, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని వక్తలు పేర్కొన్నారు. తెనాలి పట్టణంలో బుధవారం కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ప్రజా స్వామ్య, లౌకికవాద పరిరక్షణ కోసం ఇండియా కూటమిని గెలిపించాలని అసెంబ్లీ అభ్యర్థి గోపాల్ చెప్పారు. కమ్యూనిస్టుల తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. నాయకులు లోకం భాస్కరరావు, మాట్లాడుతూ అసెంబ్లీ అభ్యర్థికి మూడు నక్షత్రాల జెండా గుర్తుపైన పార్లమెంటు అభ్యర్థి అజయ్ కుమార్‌కు కంకి-కొడవలి గుర్తుపైన ఓటు ముద్రలు వేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో వివిధ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాందేవ్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 25వ వార్డులో లీలావతి ప్రచారం

**విశాలాంధ్ర - వినుకొండ :** కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయ సంఘాలు అందరికీ రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు లభిస్తాయనే విషయాన్ని మహిళలంతా గుర్తు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, కూటమి వినుకొండ అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి, శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ లీలావతి అన్నారు. ప్రస్తుతం రూ. 3 లక్షల వరకు ఉన్న వడ్డీలేని రుణాల పరిమితిని రూ. 10 లక్షలకు పెంచుతూ కూటమి మేనిఫెస్టో లో కూడా పేర్కొన్నామని స్పష్టం చేశారామె. సూపర్ సిక్స్ హామీలకు ఇది అదనం అని, ఈ సదావకాశం అందుకోవడానికి ప్రతిఇంట్లో 2ఓట్లు కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలు అంతా తమ రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి ఎమ్మెల్యేగా జీవీని, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని ఆమె కోరారు.

## టీడీపీలో చేరికలు

**విశాలాంధ్ర-వినుకొండ :** వినుకొండ నియోజక వర్గం, సరికొండపాలెం గ్రామం నుండి వైసీపీని వీడి టీడీపీలోకి 2 కుటుంబాలు చేరిక, వీరినీ వినుకొండ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి పార్టీల అభ్యర్థి జీవి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేనలో చేరికలు

**విశాలాంధ్ర-వినుకొండ:** స్థానిక వెల్లటూరు రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో కొండ కింద ఉప్పరపాలెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు అధికార వైసీపీని వీడి జనసేన పార్టీ చేరారు. ఈ సందర్భంగా వారందరిని కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ కొంజేటి నాగ శ్రీను మాట్లాడుతూ మరో ఐదు రోజుల్లో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో అధికార పార్టీని వీడి ప్రజలు స్వచ్ఛందంగా జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీలలో చేరటం శుభ పరిణామన్నారు. మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరికలు

**విశాలాంధ్ర - వినుకొండ :** వినుకొండ నియోజకవర్గంలోని వినుకొండ మండలం వెంకుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీకి చెందిన 5 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆహ్వానించారు. ముఖ్యమంత్రి ఈ 5 సంవత్స రాలలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి మరియు వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు వినుకొండ నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి చూసి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని చెప్పారు. నేటి నుంచి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులుగా మీకు పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని వారు తెలిపారు.

### పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, శ్రీనగర్ 3వ లైను, డోరు నెం.7-17-140/ఎ కాపురస్తులు పొందూరి వెంకటరావు గారి కుమారుడు పొందూరి గోపాల గంగాధర రావు (సెల్: 94402 60438) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **X8353414** ఒరిజినల్‌ను ది.25-04-2024న నా ఇంటి వద్ద నుండి అరండల్‌పేటకు జిరాక్సు కోసం బైకుపై వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

## టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ

**విశాలాంధ్ర-తాడేపల్లి :** మీ బిడ్డలా ఆదరించి, అవకాశమివ్వండి నారా లోకేష్ మంగళగిరి నియోజక వర్గాన్ని, రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాడని ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణం పొలకంపాడులో నారా లోకేష్ కుటుంబ సభ్యులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో గురించి వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఘన స్వాగతం పలికి మహిళలు హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజక వర్గంలో నారా లోకేష్‌కు ప్రజా స్పందన బాగుందని పేర్కొన్నారు. ఎవరితో మాట్లాడిన నారా లోకేష్‌కే తమ ఓటు చేస్తామని చెబుతున్నారని అన్నారు. వైసీపీ ఈ ఐదేళ్లు అరాచకపాలనను రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే నారా లోకేష్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరి మాధవి మణి, నందమూరి దీపిక, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, డి.కవిత ప్రసాద్, డి.ప్రసాద్, గొరినేని చంద్ర, గొరినేని శాంతి, వల్లూరిపల్లి దుర్గాప్రసాద్, వల్లూరిపల్లి శారద, వల్లభనేని వెంకట్రావు, దారా దాసు తదితరులు పాల్గొన్నారు.

### Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:

Name and address of Candidate : **LAVU SRIKRISHNA DEVARAYALU**
**S/o Rathaiah, R/o Door No.15-19,**
**Brundavan Gardens,**
**Guntur.522006, Andhra Pradesh State**

Name of Election : **MEMBER OF LOK SABHA (House of the People)**

Name of Constituency : **14-NARASARAOPET Parliamentary Constituency**

I, **LAVUSRIKRISHNA DEVARAYALU** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending Criminal Cases | | | | |
|---|---|---|---|---|---|
| 1. | Name of Court | Case No. and Status of case | Sections(s) of Acts concerned and brief description of offence(s) | Name of court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| | NOT APPLICABLE | | | | |

Sd/- LAVU SRIKRISHNA DEVARAYALU
14-NARASARAOPET Parliamentary Constituency

### Format C-1
### (Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors Vs. Union of India &Anr.)

Name and address of Candidate : Sri.**Kummeta Koti Reddy**, S/o Koti Reddy, R/o House No.4-32-1, Near Boddurayi Center,Ramireddypalem,Rompicherla Mandal, Palnadu District, Andhra Pradesh, Pin Code:522 617

Name of Political Party : **Indipendent**

(Independent candidates should write "Independent 'here)

Name of Election:Andhrapradesh Legislative Assembly

Name of Constituency: 97- Narasaraopet AC

I, Sri.**Kummeta Koti Reddy** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal case

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | 1st AJCJ Narasaraopet | F.I.R No. 162/2023 Dt.19-09-2023 Narasaraopet I Town PS | INVESTIGATION / SOME MORE WITNESSES EXAMINED | U/s.341, 353 r/w149 of IPC |
| 2 | 1st AJCJ Narasaraopet | F.I.R No. 356/2022 Dt.03-11-2022 Narasaraopet Rural PS | Under Investigation | U/s.447, 427, 506 r/w 34 of IPC |
| 3 | 1st AJCJ Narasaraopet | F.I.R No.341/2022 Dt.23-04-2022 Narasaraopet Rural PS | Investigation | U/s.341,143,353,509 r/w 149 of |
| 4 | 2nd AJCJ Narasaraopet | F.I.R No.175/2019 Dt.22-02-2019 Rompicherla PS | Investigation/ Bind Over | U/s.107 CRPC |

(B) Details about case of Conviction for Criminal Offences : NIL

| Sl. No. | Name of Court & date(s) of orders(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | | |

Sd/- **Kummeta Koti Reddy**

## మంచికలపూడిలో 'ఇండియా' కూటమి అభ్యర్థుల ప్రచారం

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని మంచికలపూడి గ్రామంలో బుధవారం ఇండియా కూటమి బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్, మంగళగిరి నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి కామ్రేడ్ జొన్న శివశంకర్‌లను మే 13 జరిగే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యార్లగడ్డ శివయ్య, జాలాదిజాన్ బాబు, కాసా రాంబాబు, మహంకాళి సుబ్బారావు, యార్లగడ్డ లక్ష్మి, జ్యోతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ గడువు పెంచాలి : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పోస్టల్ బ్యాలెట్‌కు మరొక్క రోజు గడువు పెంచాలని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ జరుగుతున్న విధానాన్ని ఆయన పర్యవేక్షించారు. ఉద్యోగ-ఓటర్లను కలుసుకొని పోలింగ్ విధానం పై ఏదైనా అభ్యంతరాలు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు పోతురాజు సమత, ఈరంటి హరిబాబు, వేములపల్లి శ్రీరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక ప్రదేశాలలో సీసీ కెమేరాలు : ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలోని సమస్యాత్మకంగా గుర్తించిన అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉన్న పోలింగ్ స్టేషన్స్‌ని 100 శాతం వెబ్ కాస్టింగ్‌తో కవర్ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. జిల్లాలోని పెదకూరపాడు, గురజాల, మాచర్ల, వినుకొండ నియోజకవర్గాలలో ఉన్న పోలింగ్ స్టేషన్స్ అన్నింటిలోనూ లోపల బయట కూడా వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ స్టేషన్ లోపల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అది రికార్డు అవుతుంది. అలాగే ఇంకొక కెమెరా బయట నుండి వెబ్ కాస్టింగ్ వైపు ఫేస్ చేసి ఉంటుంది. దీనికి అదనంగా ఇంకొక లేయర్ ఆఫ్ సెక్యూరిటీ ఉండేలాగా పోలీస్ వారి తరపు నుండి ఈ సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్స్ ఏవైతే ఉన్నాయో వాటన్నింటిలోనూ 800 సీసీ కెమెరాలు పెట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఏ చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా గాని అక్కడ దగ్గరలో ఉన్న క్విక్ రెస్పాన్స్ టీం లేదా రాపిడ్ రెస్పాన్స్ టీం లను సత్వరం అక్కడికి తరలించి ఆ సమస్యను సాల్వ్ చేసే విధంగా ప్లాన్ చేయడం జరిగిందనీ అన్నారు. ఈ సీసీ కెమెరాలు ఆర్డీ ఎలక్షన్ కమిషనర్ వారు ప్రొవైడ్ చేసిన వెబ్ కాస్టింగ్‌కి అదనంగా ఉండి ఏ రకమైన సంఘటనలు జరగకుండా ఉండేందుకు తోడ్పడతాయని ఆశిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

# 'జంగాల'ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## సీపీఐ శ్రేణుల విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి బలపరిచిన గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర బృందం బుధవారం గుంటూరు ఆనందపేట ఏరియా గొలుసు కొండలరావు నగర్, ఆజాద్ నగర్ తదితర ప్రాంతంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులురావుల అంజిబాబు, ఎస్‌కే మహమ్మద్ జైద్(మున్నా), సీపీఐ నగర కౌన్సిల్ సభ్యులు ఎస్‌కే వలి, ఏరియా నాయకులు రియాజ్, ఎస్‌కే అజీజ్, ఇనాయత్, ఇలియాజ్, రెహమాన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'కంకి కొడవలి' గుర్తుపై ఓటు వేయండి

✸ విద్యార్థి, యువజన సంఘాల ప్రచారం

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఈవీఎం బ్యాలెట్‌లో 9వ నెంబర్ మీద ఉన్న కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు లోని స్థానిక ఆనందపేట, ఆటోనగర్, పొన్నూరు రోడ్డు, మాయాబజార్, పెద్ద మసీదు, కింగ్ హోటల్ సెంటర్ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఇప్టా జాతీయ కార్యదర్శి గని, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు బండారపు శశి, సాయి, బన్నీ, బంటి తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ను గెలిపించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం : సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ ఇండియా కూటమి బలపరచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుశీల్ రాజాలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ నాయకులు బుధవారం ఫిరంగిపురం మండలంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇండియా కూటమిని గెలిపిస్తే ప్రజా సంక్షేమాభివృద్ధికి నిత్యం కృషి చేస్తుందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ నాయకులు షేక్ కరిముల్లా, ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: మతోన్మాద బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే ప్రజాఉద్యమ నాయకుడు సీపీఐ గుం టూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్, సీపీఎం మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివశంకర్ లను తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని బుధవారం ఉదయం మంగళగిరి పట్టణంలోని ఇందిరా నగర్‌లో సీపీఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ గుంటూరు పార్ల మెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను కంకి కొడవలి గుర్తుపై, సీపీఎం మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివశంకర్ సుత్తి కొడవలి నక్షత్రం పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ ఏరియా కమిటీ సభ్యులు అన్నవరపు ప్రభాకర్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, సీపీఐఇందిరానగర్ శాఖ కార్యదర్శి ఉడతా శ్రీనివాసరావు, గండికోట దుర్గారావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, బాపనపల్లి శంకర్రావు, నరసింహారావు, ఇంటింటికి తిరుగుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు చేసిన ఉద్యమాలను ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థులకు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.


**Format C-1**

**[For candidate to publish in Newspapers, TV]**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. union of India &Anr.)

Name and Address of Candidate: Barre SreenivasaRao (Jai Bheem Srinivas)
Name Of Political Party:Telugu Rajadhikara Samiti Party
Name Of Election : AP General Elections-2024.
Name of Constituency: 12-Vijayawada Parliament Constituency
I,Barre SreenivasaRao (Jai Bheem Srinivas) ,a Candidate for the above mentioned election ,declare for public information the following detals about my Criminal Antecedents:

| Sl.No | Pending Criminal cases | | | Details about cases on Conviction For criminal of Offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No and Status of Case | Section(s) of Act Concerned and Brief description of offence(s) | NameofCourt&Date(s)ofOrder(s) | DiscriptionofOffence(s)&Punishment imposed |
| 1 | III Addl. Junior Civil Judge, Vijayawada | CrNo.629/17,Satyanaryan Puram PS&Pending | Sec417,467,420IPC & Cheating, Dishonestly | Not Applicable | Not Applicable |
| 2 | Not Known | CrNo.926/20 Bhavanipuram P.S&UI | Sec182,506IPC&155(2) CrPC&False Information, Criminal Intimidation | Not Applicable | Not Applicable |
| 3 | Not Known | CrNo.574/22, Kanchikacherla,P.S &UI | Sec447,506,r/w34IPC&Criminal Trespass & Criminal Intimidation | Not Applicable | Not Applicable |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No | Name of Court & date(s) of order(s) | Description of offence(s)& punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| NIL AND HENCE NOT APPLICABLE | | | |

**Format C-1**

**(for candidate to publish in Newspapers, TV)**

Declaration about Criminal Cases:

Name and address of candidate : **KASUKURTHI NAVEEN,** S/o. Kasukurthi Balaraju, R/o.Door No.3-235, Undavalli Village, Tadepalli Mandal, Guntur Dist - 522501, Andhra Pradesh State.
Name of political party : **INDEPENDENT**
Name of Election: **MEMBER OF ASSEMBLY**
Name of Constituency:**87-MANGALAGIRI, Assembly Constituency**
I, **KASUKURTHI NAVEEN**(Name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Pending Criminal Cases | | | | | |
|---|---|---|---|---|---|
| Sl.No | Name of Court | Case No. and Status of Case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court &date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1) | Court of Addition Junior Civil Court Mangalagiri | C.No: 48/SEB-GNT(U)/2021 Cr.No.643/2021 | U/s 34(a) of AP Excise Act. 1968 | This Case pending | This Case pending |

**Sd/- KASUKURTHI NAVEEN**
**87-MANGALAGIRI Legislative Assembly of Andhra Pradesh State**